సాక్షి యాదాద్రి భువనగిరి

గురువారం । 23 । ఫిబ్రవరి । 2023



అభివృద్ధికి సహకరించాలి

భువనగిరిలో అభివృద్ధి పనులకు విపక్ష కౌన్సిలర్లు సహకరించాలని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. - 8లో



నిధుల్లేక నిలిచిన పనులు

మోత్కూరు జెడ్పీ హైస్కూల్‌లో చేపట్టిన కళా వేదిక, డైనింగ్‌హాల్ నిర్మాణ పనులు నిధుల్లేక నిలిచిపోయాయి. - 9లో



వాతావరణం

గరిష్టం/కనిష్టం 36°/18°

ఆకాశం నిర్మలంగా ఉంటుంది. మధ్యాహ్నం ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుంది.

న్యూస్‌రీల్

కాంగ్రెస్ నాయకుల అరెస్ట్ అక్రమం : కుంభం

భువనగిరి టౌన్: భువనగిరి ఎమ్మెల్యేను ప్రశ్నించినందుకు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, నాయకులను అరెస్ట్ చేయడం అక్రమమంమని, దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల సమయంలో మాత్రమే భువనగిరి మున్సిపాలిటీలో వార్డుల్లో పర్యటించిన ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి మరోసారి ఎన్నికలు వస్తున్నాయని ఉద్దేశంతో పర్యటిస్తున్నారని ఆరోపించారు. స్థానిక కౌన్సిలర్లకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఎమ్మెల్యే వివిధ వార్డుల్లో పర్యటించడం ఏంటని ప్రశ్నించారు. గతంలో ఇచ్చిన హామీలను అడిగినందుకు అక్రమంగా అరెస్టులు చేయించడం బీఆర్ఎస్ ప్రభుత్వానికే చెల్లుబాటు అవుతుందని ఆరోపించారు.

భూ సమస్యలు త్వరగా పరిష్కరించాలి



రికార్డులు పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

బొమ్మలరామారం: మీ సేవ కేంద్రాల ద్వారా ధరణి పోర్టల్‌లో అర్జీలు పెట్టుకున్న దరఖాస్తుదారుల భూ సమస్యలను త్వరగా పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి ఆదేశించారు. బుధవారం బొమ్మలరామారం తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించి మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా రైతులు ఎదుర్కొంటున్న భూ రికార్డుల సమస్యలు పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పద్మసుందరి, డీటీ రామానుజాచార్యులు, ఎంఆర్ఐ విజయరామారావు, ఎఎస్ఓ శ్రీనివాస్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సాధారణ కాన్పుల సంఖ్య పెంచాలి



సిబ్బందితో మాట్లాడుతున్న డీఎంహెచ్‌ఓ

ఆలేరురూరల్: ప్రభుత్వ ఆస్పత్రుల్లో సాధారణ కాన్పులు పెరిగేలా చూడాలని జిల్లా వైద్యాధికారి చిన్నానాయక్ అన్నారు. ఆలేరు పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సీహెచ్‌సీ)లో బుధవారం ఆయన వైద్య బృందంతో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. ఆపరేషన్ థియేటర్, పలు రికార్డులు, మందులతోపాటు వసతులను పరిశీలించారు. సిబ్బంది క్రమం తప్పకుండా విధులకు వస్తున్నారా లేదా అని ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీహెచ్‌సీపై వచ్చిన అభియోగంపై జిల్లా కలెక్టర్ ఆదేశాలతో విచారణ చేసేందుకు నిజ నిర్ధారణ బృందంతో వచ్చామని తెలిపారు. పూర్తి విచారణ జరిపి వారం రోజుల్లో చర్యలు తీసుకుంటామన్నారు. ఆస్పత్రిలో ఎలాంటి లోటుపాట్లు, ఇబ్బందులు ఉన్నా అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌సీ సూపరింటెండెంట్ నిఖిల పాల్గొన్నారు.

చేనేత కార్మికులకు అవగాహన సదస్సు



అవగాహన కల్పిస్తున్న రాజ్‌కుమార్

భూదాన్‌పోచంపల్లి: పట్టణ కేంద్రంలోని టై అండ్ డై అసోషియేషన్ భవనంలో బుధవారం పోచంపల్లి హస్తకళల వీవర్స్ అసోషియేషన్, హెచ్‌సీఎల్ ఫౌండేషన్, ఎఫ్ఎంసీ ఫౌండేషన్ సంయుక్త సహకారంతో చేనేత కార్మికులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఎగ్జిబిషన్లలో చేనేత వస్త్రాల విక్రయాలు, ఆన్‌లైన్ మార్కెటింగ్, నూతన డిజైన్ల రూపకల్పన తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎఫ్ఎంసీ ఫౌండేషన్ రీజినల్‌మేనేజర్ రాజ్‌కుమార్ మాట్లాడుతూ తమ వస్త్రోత్పత్తులను మార్కెటింగ్ చేసుకొనేందుకు ఫౌండేషన్ల ఆధ్వర్యంలో 'మైహట్' అనే వెబ్‌సైట్ తెరిచి ఒక వేదిక కల్పించామని వెల్లడించారు. కార్యక్రమంలో హస్తకళల వీవర్స్ అసోషియేషన్ అధ్యక్షుడు చిక్క కృష్ణ, ప్రధానకార్యదర్శి డబ్బీకార్ సాహెబ్, చేనేత కార్మిక సంఘం అధ్యక్షురాలు మెరుగు శశికళ, చేనేత జన సమాఖ్య రాష్ట్ర నాయకుడు చింతకింది రమేశ్, ఫౌండేషన్ ప్రతినిధులు హీరాక్‌జ్యోతి, మొహంతా, మహేందర్, శ్రీనుబాబు, కైరంకొండ సాగర్, ప్రోగ్రామ్ ఆఫీసర్ రాజు కూర్కర్, గంజి బస్వలింగం, ఏలే శ్రీను పాల్గొన్నారు.

● ధ్వజారోహణం, భేరీ పూజ



యాదాద్రి బ్రహ్మోత్సవాల్లో బుధవారం ధ్వజారోహణం కార్యక్రమంలో గరుడపటానికి పూజలు చేస్తున్న అర్చకులు



రాత్రి నిర్వహించిన భేరీ పూజలో డోలు వాయిస్తున్న ఆలయ ప్రధానార్చకుడు

పాలు అరకొరే..!

అంగన్‌వాడీలకు పూర్తిస్థాయిలో అందక రెండునెలలు

- సక్రమంగా సరఫరా చేయని కాంట్రాక్టర్
- పొరుగు కేంద్రాల నుంచి బదులు తెచ్చి పంపిణీ చేస్తున్న టీచర్లు
- గర్భిణులు, బాలింతలు, పిల్లల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం
- కొరవడిన జిల్లా అధికారుల పర్యవేక్షణ



కేంద్రాలకు పంపిణీ చేసే పాల ప్యాకెట్లు (ఫైల్)

సాక్షి, యాదాద్రి: జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పాల కొరత ఏర్పడింది. కేంద్రాలకు రెండు నెలలుగా పూర్తిస్థాయిలో పాలు సరఫరా కావడం లేదు. అన్ని కేంద్రాలకు ప్రతినెలా రెండు లక్షల లీటర్ల పాలు సరఫరా చేయాల్సి ఉంది. వీటిని బాలింతలు, గర్భిణులకు క్రమం తప్పకుండా ఇవ్వాల్సి ఉన్నా కేంద్రాల నిర్వాహకులు అందించ లేక పోతున్నారు. ఫలితంగా జిల్లాలో వేలాది మంది లబ్ధిదారులకు పాలు సరిగా అందడం లేదు.

లబ్ధిదారుల వివరాలు	
ఐసీడీఎస్ ప్రాజెక్టులు	04
అంగన్‌వాడీ కేంద్రాలు (ప్రధాన 844, మినీ 57)	901
గర్భిణులు	5,844
బాలింతలు	4,316
0 నుంచి 3 ఏళ్ల చిన్నారులు	26,974
3 నుంచి 6 ఏళ్ల లోపువారు	19,051

జనవరి నుంచి..

మాత, శిశు మరణాలను తగ్గించాలనే ఉద్దేశంతో పాలు, ఇతర పౌష్టికాహారం అందిస్తూనే.. పిల్లలకు ప్రీస్కూల్ నిమిత్తం ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఇందులో పేర్లు నమోదు చేసుకున్న గర్భిణులు, బాలింతలకు ప్రతి రోజూ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందిస్తూనే నెలకు ఆరు లీటర్ల పాలు అందజేస్తున్నారు. జనవరి నుంచి పాలు లేకుండా కేవలం ఇతర పౌష్టికారహారం, కోడి గుడ్లు మాత్రమే ఇస్తున్నారు. రెండు నెలలకోసారి పాల ప్యాకెట్లను కేంద్రాలకు సరఫరా చేస్తున్నారు. నవంబర్ నెల చివరి వారంలో కేంద్రాలకు పాలు సరఫరా చేశారు. అప్పటి నుంచి పాల సరఫరా నిలిచిపోయింది. దీంతో ఆయా కేంద్రాకు వస్తున్న లబ్ధిదారులకు పాలు లేవని చెప్పడంతో తిరిగి వెళ్తున్నారు. జనవరి చివరి వారం వరకు పొరుగున గల కేంద్రాల్లో నిల్వ ఉన్న పాలను బదులు తీసుకుని లబ్ధిదారులకు పంపిణీ చేసినట్టు తెలిసింది. జిల్లాలోని ఆలేరు, భువనగిరి, మోత్కూరు, రామన్నపేట ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లోని గర్భిణులు, బాలింతలకు ఒక్కొక్కరికి రోజుకు 200 మిల్లీలీటర్లు వేడి చేసిన పాలు 30 రోజులు ఇవ్వాల్సి ఉన్నా అది అమలు కావడం లేదు.

హాకా నుంచి నిలిచిన పాల సరఫరా

ప్రభుత్వరంగ సంస్థ అయిన హైదరాబాద్ అగ్రికల్చర్ కోఆపరేటివ్ అసోసియేషన్ (హాకా) నుంచి జిల్లాకు పాలు సరఫరా అవుతాయి. అయితే టెండర్ల ప్రక్రియలో జాప్యం వల్లే పాలు సరిగా సరఫరా కావడంలేదని ఆ సంస్థ అధికారులు చెబుతున్నారు. మరోవైపు రెండు నెలలుగా కేంద్రాల్లో పాలు లేకున్నా అధికారుల పర్యవేక్షణ లోపించింది. ప్రతి శుక్రవారం కలెక్టర్ పమేలా సత్పతి జిల్లాలోని ఏదో ఒక అంగన్‌వాడీ కేంద్రానికి వెళ్లి రోజు మొత్తం లబ్ధిదారులతో గడుపుతున్నారు. పాలు సరఫరా సరిగా జరగడం లేదన్న విషయాన్ని అధికారులు.. కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లలేకపోయారు. పాలు సరఫరా చేసే కాంట్రాక్టర్‌కు ఐసీడీఎస్ కార్యాలయంలో పనిచేసే అధికారులు మధ్య సయోధ్య కుదరనందు వల్లే పాల సరఫరా నిలిచిపోయినట్లు తెలుస్తోంది.

కల్తీ పాలతో భయం

కొన్ని రోజుల నుంచి జిల్లాలో కల్తీ పాల వ్యాపారం గుట్టు రట్టు అవుతోంది. ప్రభుత్వం సరఫరా చేసే పాలు నిలిచిపోవడంతో బహిరంగ మార్కెట్‌లో లభించే పాలను కొనుగోలు చేయలేకపోతున్నారు. కల్తీ పాలు ఎక్కడ అమ్ముతున్నారో తెలియని పరిస్థితి. కల్తీ పాలు కొనుగోలు చేసి తాగితే గర్భిణులు, బాలింతలు, చిన్నారులు అనారోగ్యం బారిన పడే ప్రమాదం ఉంది. స్వచ్ఛమైన పాలు ఎక్కడ దొరకకపోతే కొనుగోలు చేయడం మానేస్తున్నారు. దీంతో అంగన్‌వాడీ కేంద్రాల లబ్ధిదారులకు సరిగా పాలు అందని పరిస్థితి నెలకొంది.

పాలు సరఫరా చేయాలి



అంగన్‌వాడీ కేంద్రాలకు పాలు సరఫరా వెంటనే చేయాలి. రెండు నెలలుగా పాలు సరఫరా నిలిచిపోవడంతో గర్భిణులు, పిల్లలకు పౌష్టికాహారం అందడంలేదు. అధికారులు వెంటనే స్పందించి కేంద్రాలకు పాలు అందేలా చూడాలి.

– జనగాం కవితానర్సింహాచారి, 13వ వార్డు కౌన్సిలర్, భువనగిరి

మూడు రోజుల్లో పంపిణీ చేస్తాం



జిల్లాలో పాల సరఫరాలో ఎక్కడా ఇబ్బంది లేదు. ఎక్కడైనా ఇబ్బంది ఉంటే రెండు మూడు రోజుల్లో సరఫరా చేస్తాం. హైదరాబాద్‌లో వేసే టెండర్ల ప్రక్రియ సందర్భంగా కొంత జాప్యం జరిగినట్లు తెలుస్తోంది. కాంట్రాక్టర్లు పాలు సరఫరా చేయడంలో జరిగిన జాప్యం వల్లే కొన్ని కేంద్రాల్లో పాల కొరత ఏర్పడింది.

– కృష్ణవేణి, ఐసీడీఎస్ జిల్లా అధికారిణి, యాదాద్రి భువనగిరి

కనీస వేతనాల గెజిట్‌ను అమలు చేయాలి

- కలెక్టర్ పమేలా సత్పతి



మాట్లాడుతున్న కలెక్టర్ పమేలా సత్పతి

సాక్షి, యాదాద్రి: కనీస వేతనాల గెజిట్ అమలయ్యేలా సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. బుధవారం కాన్ఫరెన్స్ హాలులో 2022–24 సంవత్సరాలను సంబంధించిన ఎస్ఎంఆర్ కనీస వేతనాల గెజిట్‌ను కలెక్టర్ ఆమోదించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు అమలు చేయాలని, వివిధ శాఖల్లోని వివిధ కేటగిరీల్లో పనిచేసే సిబ్బంది పని వేళలు, వేతనాలపై పర్యవేక్షించాలని, ప్రతి మూడు నెలలకోసారి సమీక్ష చేపట్టాలని జిల్లా లేబర్ ఆఫీసర్ అలీమొద్దీన్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి జయపాల్‌రెడ్డి, పంచాయితీ రాజ్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఎస్.వెంకటేశ్వర్లు, కార్మిక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

సర్వీస్ రోడ్డు సౌకర్యం కల్పిస్తాం

అనంతరం కలెక్టర్.. కేంద్రీయ విద్యాలయ మేనేజ్‌మెంట్ కమిటీతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హైదరాబాద్ హైవే రోడ్డులో నూతనంగా నిర్మించిన భవనంలోకి కేంద్రీయ విద్యాలయ భవనం మూడు నెలల్లో మారనున్నందున సర్వీస్ రోడ్డు సౌకర్యం కల్పించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రస్తుతమున్న కేంద్రీయ విద్యాలయ భవనంలో విద్యుత్‌స్తంభం ఏర్పాటు చేసి, నీరు లీకేజీ కాకుండా చర్యలు తీసుకోవాలని పీఆర్ డీఈ గిరిధర్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్‌రెడ్డి, కేంద్రీయ విద్యాలయ ఇంచార్జ్ ప్రిన్సిపల్ ప్రియరాణి, డిప్యూటీ ప్యారా మెడికల్ ఆఫీసర్ ధరణికుమార్, పంచాయితీరాజ్ ఏఈఈ ప్రసాద్, తల్లిదండ్రుల కమిటీ సభ్యులు కె.రమేష్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు. అనంతరం రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్‌కుమార్ సుల్తానియా నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌కు కలెక్టర్ హాజరయ్యారు. ఆమె వెంట అదనపు కలెక్టర్ దీపక్‌తివారీ, డీఆర్‌డీఓ మందడి ఉపేందర్‌రెడ్డి, డీపీఓ సునంద, పీఆర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్.వెంకటేశ్వర్లు, అడిషనల్ డీఆర్‌డీఓ నాగిరెడ్డి తదితరులు ఉన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

- డీఈఓ నారాయణరెడ్డి
- కొలనుపాక హైస్కూల్ హెచ్‌ఎంకు షోకాజ్ నోటీస్ జారీ



పాఠశాల సిబ్బందితో సమావేశమైన డీఈఓ

ఆలేరురూరల్: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనాన్ని నాణ్యతగా పెట్టాలని డీఈఓ నారాయణరెడ్డి అన్నారు. బుధవారం ఆయన ఆలేరు మండలం కొలనుపాకలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాల ప్రహరీ, భోజనశాల, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. మన ఊరు –మనబడి కింద మంజూరైన పనులు, నిధుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. టీచర్స్ హాజరు రిజిస్టర్లను పరిశీలించి ఓసీఎల్ తీసుకుంటున్న ఉపాధ్యాయుల వివరాలు తెలుసుకొని గరం గరం అయ్యారు. వెంటనే వారి ఓసీఎల్ రద్దు చేయాలని హెచ్‌ఎంకు సూచించారు. పాఠశాలలో చేపట్టాల్సిన నిర్మాణాలను తక్షణమే పూర్తిచేయాలని, లేదంటే నిధులు వెనక్కి వెళ్లే అవకాశాలు ఉంటాయన్నారు. అనంతరం పాఠశాల సిబ్బందితో సమావేశమై మాట్లాడారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. ఎండీఎం ఇన్‌చార్జితో స్టాక్ రిజిస్టర్లు పరిశీలించి అప్‌డేట్ లేవన్నారు. మధ్యాహ్న భోజనం సరిగా లేనందున పాఠశాల ప్రధానోపాధ్యాయుడికి షోకాజ్ నోటీస్ జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది తదితురులు ఉన్నారు.

ఆయిల్‌పామ్ సాగుతో ఆర్థికాభివృద్ధి



మొక్క నాటి నీళ్లు పోస్తున్న రామకృష్ణారెడ్డి

వలిగొండ: ఆయిల్‌పామ్ తోటల సాగుతో రైతుల ఆర్థికాభివృద్ధి సాధించవచ్చని రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని జంగారెడ్డిపల్లిలో రైతు బద్దం మహేందర్‌రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్‌పామ్ మొక్కలు నాటి మాట్లాడారు. రైతులు తక్కువ పెట్టుబడితో అధికాదాయం వచ్చే ఆయిల్ పామ్ పంటను సాగుచేసి 30 సంవత్సరాల వరకు దిగుబడులు పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శివరాత్రి ఎల్లమ్మ, మండల రైతు బంధు కన్వీనర్ పనుమటి మమతా నరేందర్‌రెడ్డి, మండల వ్యవసాయ అధికారిణి అంజనీదేవి, తుమ్మల వెంకట్‌రెడ్డి, చిట్టెడి జనార్దన్‌రెడ్డి, వాకిటి అనంతరెడ్డి, లింగ స్వామి, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవ వెలుగులేవీ..!



యాదాద్రి కొండపై భక్తులు వెళ్లే స్వాగత తోరణం వద్ద వెలగని విద్యుత్ దీపాలు



వైకుంఠ ద్వారం వద్ద కర్రలు కట్టి వదిలేసిన దృశ్యం

- యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి వార్షిక ఉత్సవాలు ప్రారంభమై రెండు రోజులు
- ఎక్కడా సరిగా వెలగని విద్యుత్ దీపాలు

యాదగిరిగుట్ట: యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి ప్రధానాలయం ఉద్ఘాటన జరిగిన తరువాత తొలిసారిగా స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరిపిస్తున్నామని ఆలయ అధికారులు గొప్పగా చెప్పుతున్నారే తప్ప.. అది ఆచరణలో కనిపించడం లేదు. శ్రీస్వామి వారి ఉత్సవాలకు రూ.1.50కోట్లు ఖర్చు చేస్తుండగా ఇందులో తాత్కాలిక విద్యుత్ దీపాలంకరణకే రూ.50లక్షలు ఖర్చు చేస్తున్నామని అధికారులు ప్రకటించారు. కానీ బ్రహ్మోత్సవాలు ప్రారంభమై రెండు రోజులు గడుస్తున్నా.. విద్యుత్ దీపాలు సరిగా వెలగడం లేదు. మెట్ల దారి, వైకుంఠద్వారం, కొండపైన నూతనంగా నిర్మించిన భారీ ఆర్చి వద్ద కనీసం విద్యుత్ దీపాలు లేకపోవడంతో బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు తప్పడం లేదు. గతంలో బాలాలయంలో ఉన్నప్పుడు ఒకటి, రెండు రోజుల ముందు విద్యుత్ దీపాల అలంకరణ పూర్తి చేశారని, కానీ ఇప్పుడు ప్రధానాలయం ప్రారంభం అయ్యాక జరుగుతున్న తొలి ఉత్సవాల్లో అధికారుల నిర్లక్ష్యం కళ్లకు కొట్టించినట్లు కనిపిస్తుందని స్థానికులు అంటున్నారు. ఆదాయంపై ఉన్న ప్రేమ.. శ్రీస్వామి వారి బ్రహ్మోత్సవాలపై లేదని, అందుకే ఆలయ బ్రహ్మోత్సవాల్లో విద్యుత్, పుష్పాల అలంకరణ వంటి వాటిని సరిగా చేయలేదని భక్తులు అంటున్నారు.

మిగిలింది 40 రోజులే..

- మున్సిపాలిటీల్లో నెమ్మదించిన ఆస్తిపన్ను వసూళ్లు
- ఇప్పటి వరకు 50శాతమే పూర్తి
- గడువులోగా లక్ష్యం చేరేది కష్టమే!



భువనగిరి మున్సిపల్ కార్యాలయం

భువనగిరి: జిల్లాలోని మున్సిపాలిటీల్లో ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి గాను ఆస్తి పన్ను వసూళ్లు నత్తనడకన సాగుతున్నాయి. దీంతో మున్సిపాలిటీల్లో నిర్దేశించుకున్న లక్ష్యం గడువులోగా నెరవేరే పరిస్థితి కనిపించడ లేదు. ఇంకా 40 రోజులు మాత్రమే గడువు ఉన్నప్పటికీ కొన్ని మున్సిపాలిటీల్లో 50శాతం లోపే పన్ను వసూళ్లు చేశారు. అయినప్పటికీ ఎలాంటి ప్రత్యేక కార్యాచరణను రూపొందించి అమలు చేస్తున్న దాఖలాలు లేవు. ఈ సంవత్సరం కూడా ఏ మున్సిపాలిటీలోనూ వందశాతం పన్ను వసూలయ్యేది కష్టంగానే ఉంది.

మున్సిపాలిటీల్లో ఆస్తి పన్ను వసూళ్ల వివరాలు		
మున్సిపాలిటీ	డిమాండ్ (రూ.కోట్లలో..)	వసూలు
భువనగిరి	7.52	4.11
చౌటుప్పల్	5.03	3.41
యాదగిరిగుట్ట	2.10	1.20
ఆలేరు	1.82	0.93
పోచంపల్లి	1.80	0.81
మోత్కూర్	1.08	0.65

కరోనా తర్వాత ఆసక్తి చూపట్లే..!

జిల్లాలో భువనగిరితో పాటు యాదగిరిగుట్ట, ఆలేరు, చౌటుప్పల్, మోత్కూరు, పోచంపల్లితో కలిపి ఆరు మున్సిపాలిటీలు ఉన్నాయి. గత సంవత్సరం కూడా ఏ ఒక్క మున్సిపాలిటీలో వందశాతం ఆస్తి పన్నును వసూలు చేసిన దాఖలాలు లేవు. కరోనా తర్వాత గత సంవత్సరం ఆస్తి పన్ను చెల్లించడానికి పెద్దగా ఆసక్తి చూపలేదు. అలాగే బకాయి పన్ను చెల్లింపు గత సెప్టెంబర్ వరకు ప్రభుత్వం వడ్డీ మాఫీ అవకాశం కల్పించిన పెండింగ్‌లో ఉన్న ఆస్తి పన్నులు అంతగా వసూలు కాలేదు.

నాలుగింటిలో 50శాతమే..

ఇప్పటి వరకు భువనగిరి, చౌటుప్పల్, ఆలేరు, మోత్కూరు మున్సిపాలిటీల్లో మాత్రమే 50 శాతం వరకు ఆస్తి పన్నులు వసూలు చేశారు. ఆయా మున్సిపాలిటీల్లో లక్ష్యం మేరకు పన్ను వసూలు కోసం ప్రత్యేక కార్యాచరణను రూపొందించి అమలు చేసేందుకు సిద్ధమయ్యారు. పోచంపల్లి మున్సిపాలిటీలో ఇప్పటి వరకు 50 శాతం లోపే పన్నులు వసూలు చేశారు. ఇంకా 40 రోజుల మాత్రమే గడువు ఉన్నప్పటికీ ఆలేరు మున్సిపాలిటీలో ఆస్తి పన్ను వసూళ్ల ప్రక్రియ ఆలస్యమవుతోంది.

ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేశాం..



ఆస్తి పన్ను వసూలు కోసం మున్సిపాలిటీలో ప్రత్యేక కార్యాచరణను సిద్ధం చేసి ఆరు టీంలను ఏర్పాటు చేస్తున్నాం. ఒక్కో టీంలో బిల్లు కలెక్టర్‌తో పాటు ముగ్గురు శానిటేషన్ సిబ్బంది ఉంటారు. ఇప్పటికే పట్టణంలో మైక్ ద్వారా ప్రచారం నిర్వహిస్తున్నాం. మార్చి నెల నుంచి ఇంటింటికి తిరిగి పన్ను వసూలు చేసే కార్యక్రమాన్ని చేపడుతాం. వాట్సప్‌లకు కూడా పన్ను చెల్లింపునకు సంబంధించి సమాచారం అందిస్తున్నాం.

– బి నాగిరెడ్డి మున్సిపల్ కమిషనర్ భువనగిరి

రాష్ట్రంలో కుటుంబ పాలన సాగుతోంది

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్యాంసుందర్‌రావు



భువనగిరి : మాట్లాడుతున్న శ్యాంసుందర్‌రావు

భువనగిరి, బీబీనగర్, వలిగొండ: రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబ పాలన కొనసాగుతోందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యాంసుందర్‌రావు అన్నారు. ప్రజా గోస–బీజేపీ భరోసా కార్యక్రమంలో భాగంగా బుధవారం భువనగిరి పట్టణం గంజ్ ఏరియా, బీబీనగర్ మండలం నెమురగొముల, వలిగొండ మండల కేంద్రంలో నిర్వహించి కార్నర్ మీటింగ్‌లకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తొమ్మిదేళ్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వం మోసపూరిత హామీలతో ప్రజలను మోసం చేస్తూనే ఉందన్నారు. కుటుంబ పాలన నడిపిస్తూ రాష్ట్రాన్ని దోసుకుంటున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం పేదలకు కోసం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లించి నిర్వీర్యం చేస్తోందని ఆరోపించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనపై వ్యతిరేకత మొదలైందని, రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. 2024లో జరిగే ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి కార్యకర్త కేంద్ర పథకాలను ప్రజలకు వివరించడం ద్వారా పార్టీ గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆయా ప్రాంతాల్లోని శక్తి కేంద్రాల ఇన్‌చార్జ్‌లు ఎంగిలి లక్ష్మీనారాయణ, సంకూరి శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన సమావేశాల్లో శక్తి కేంద్రాల ప్రతినిధులు బి.లక్ష్మణ్, సంతోష్, ఉమాశంకర్ రావు, నర్ల నర్సింగ్‌రావు, చందా మహేందర్ గుప్తా, విజయభాస్కర్‌రెడ్డి, పిట్టల అశోక్, జంగారెడ్డి, రాష్ట్ర, జిల్లా, పట్టణ కమిటీల నాయకులు పొట్ట నవీన్, బాల్‌రాజు, రాజేందర్ గౌడ్, సుదర్శన్, సీఎస్.రెడ్డి, ఏలె చెంద్రశేఖర్, నకిరేకంటి మొగులయ్య, నాగెల్లి సుధాకర్, రాచకొండ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బోనమెత్తిన సునీతమ్మ



గుండాల మండలం బూర్జుబావి గ్రామంలో నిర్వహిస్తున్న దుర్గమ్మ జాతరలో స్థానిక మహిళలు, యువతులతో కలిసి బోనమెత్తుకున్న ప్రభుత్వ విప్ గొంగిడి సునీత

జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న హెచ్‌ఆర్ ప్రతినిధులు, నిర్వాహకులు

కోదాడ: కోదాడలో ఈ నెల 25న నిర్వహిస్తున్న మెగా జాబ్‌మేళాను నిరుద్యోగులు సద్విని యోగం చేసుకోవాలని మేళాలో పాల్గొంటున్న కంపెనీల హెచ్‌ఆర్ ప్రతినిధులు కోరారు. బుధ వారం కోదాడ పెరికభవన్ నిర్వాహకులతో కలిసి నిర్వహించిన సమావేశంలో మాట్లా డారు. 7వ తరగతి నుంచి ఇంజనీరింగ్, పీజీ చదివిన వారందరికీ ఈ మేళాలో ఉద్యోగ అవ కాశాలు ఉంటాయని తెలిపారు. మేళాకు హాజరయ్యే వారికి అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తున్నట్లు నిర్వాహకుడు కన్మంతరెడ్డి శశిధ ర్‌రెడ్డి తెలిపారు. ఇప్పటి వరకు 6 వేల మంది నిరుద్యోగులు తమ పేర్లను నమోదు చేసుకు న్నారని, మరో రెండు మూడు రోజుల్లో ఈ సం ఖ్య 10 వేలకు చేరుకుంటుందని తెలిపారు. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోలేని వారు 25న నేరుగా వచ్చి తమ పేర్లను నమోదు చేసుకోవ చ్చని తెలిపారు. ప్రతి ఒక్కరు ఆధార్‌కార్డ్, ఐదు బయోడేటా ఫాంలు, విద్యార్హతలకు సం బంధించిన పత్రాలను తీసుకొని రావాలని కోరారు. కార్యక్రమంలో హెచ్‌ఆర్ ప్రతినిధులు మన్మోహన్, రామ్ చల్లా, రమాకాంత్‌రెడ్డి, కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏర్నేనిబాబు, డీసీసీబీ మాజీ చైర్మన్ పాండురంగారావు, వన పర్తి లక్ష్మీనారాయణ, అనంతగిరి జడ్పీటీసీ కొణతం ఉమ నాయకులు బోలిశెట్టి నాగేంద్ర బాబు, శ్రీనివాసరెడ్డి, పెండెం వెంకటేశ్వర్లు, తిపిరిశెట్టి రాజు పాల్గొన్నారు.

వ్యాధులు రాకుండా అప్రమత్తంగా ఉండాలి



జీవాలకు నట్టల నివారణ మందు వేస్తున్న పశువైద్యాధికారి

కోదాడరూరల్ : జీవాల్లో వ్యాధులు రాకుండా పెంపకందారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసరావు సూచించారు. బుధవారం మండల పరిధిలోని గుడిబండలో పశువైద్య, సంవర్థక శాఖ ఆధ్వ ర్యంలో జీవాలు, మేకలకు ఉచిత నట్టల నివార ణ మందులు వేసే కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. జీవాలకు ప్రతి మూడు నెలలకు ఒకసారి ఈనట్టల నివారణ మందులు తాగిస్తే వ్యాధుల నుంచి కాపాడుకోవచ్చన్నారు. అదే విధంగా పెంపకం దారులు వ్యాధుల పట్ల అవ గాహన పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ నాగేంద్ర బాబు, డాక్టర్ సురేంద్ర, సాయికృష్ణ , రైతులు తదితరులు పాల్గొన్నారు.

నలుగురిపై వేధింపుల కేసు

యాదగిరిగుట్ట రూరల్: ప్రేమ పేరుతో యువ తిని వేధించిన నలుగురిపై బుధవారం యాద గిరిగుట్ట రూరల్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమో దైంది. సీఐ సైదయ్య తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పెద్దకందుకూరు గ్రామానికి చెం దిన కళ్లె భాస్కర్ అదే గ్రామానికి చెందిన యువతిని ప్రేమ పేరుతో కొంత కాలంగా వేధిస్తున్నాడు. దీంతో ఆ యువతి సోదరుడు భాస్కర్‌ను వెళ్లి మందలించాడు. ఆపై కోపం తో భాస్కర్ యాదగిరిపల్లికి చెందిన కొంత మంది స్నేహితులతో కలిసి యువతి సోదరు డిపై దాడి చేశాడు. ఈ నేపథ్యంలో ఆ యువతి పోలీసులను ఆశ్రయించడంతో భాస్కర్‌తో పాటు అతడి స్నేహితులపై కేసు నమోదు చేసి నట్లు సీఐ వివరించారు.

ధ్వజారోహణం.. భేరీ పూజ

- యాదాద్రిలో రెండో రోజుకు చేరిన బ్రహ్మోత్సవాలు



ధ్వజారోహణంలో పాల్గొన్న జెడ్పీ చైర్మన్ సందీప్‌రెడ్డి, ఈఓ గీతారెడ్డి, అనువంశిక ధర్మకర్త తదితరులు

యాదగిరిగుట్ట: యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి ప్రధానాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు ఆధ్యా త్మిక వాతావరణంలో కొనసాగుతున్నాయి. బుధ వారం ఉదయం అగ్ని దేవుడికి ఆరాధన, హవనం.. గరుడ ఆళ్వారుడికి ఇష్ట నైవేద్యం.. ధ్వజపూజ.. రాత్రి సకల దేవతలకు ఇష్టమైన మేళతాళాలకు పూజ.. దేవతాహ్వానం వంటి కార్యక్రమాలతో యా దాద్రీశుడి బ్రహ్మోత్సవాలు రెండవ రోజుకు చేరా యి. గురువారం నుంచి అలంకార సేవలకు శ్రీలక్ష్మీ నరసింహస్వామి ముస్తాబుకానున్నాడు. ఉదయం, రాత్రి జరిగిన వేడుకల్లో జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సం దీప్‌రెడ్డి, ఆలయ ఈఓ గీతారెడ్డి, అనువంశిక ధర్మ కర్త బి.నర్సింహమూర్తి పాల్గొన్నారు.

ధ్వజపటం ఊరేగింపు

లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఉదయం నిత్యా రాధనలు గావించిన అనంతరం ఉత్తర ప్రథమ ప్రాకార మండపంలోని యాగశాలలో యాజ్ఞీకులు హోమాధి పూజలు నిర్వహించారు. ఉదయం 11గం టలకు నిత్య పూర్ణాహుతి జరిపించారు. అనంతరం 11.13 ప్రత్యేక వస్త్రంపై తీర్చిదిద్దిన గరుడ ఆళ్వారుడి పటాన్ని, ప్రత్యేక పల్లకిపై ఉత్సవ మూర్తులను ఊరే గింపుగా ముఖ మండపంలోని ధ్వజస్తంభం వద్దకు తీసుకువచ్చారు. అనంతరం ఉత్సవ మూర్తులకు, ధ్వజ స్తంభం వద్ద గరుడ ఆళ్వారుడి ధ్వజ పటానికి ఆచార్యులు ప్రత్యేక పూజలు గావించారు. 11.31కి ధ్వజ స్తంభానికి గరుడ ఆళ్వారుడిని చిత్రించిన ధ్వజపటాన్ని కట్టి ఆగమ శాస్త్ర పద్ధతిలో పూజలు చేపట్టారు.11.36గంటలకు ఆచార్యులు రామానుజ కూటం నుంచి భాజాభజంత్రీలు, మేళతాళాలతో గరుడ ముద్దలను తీసుకుచ్చి ఉత్సవమూర్తులు, గరుడ్మంతుడి వద్ద పూజలు చేశారు. 11.51గంట లకు ధ్వజపటానికి హారతినిచ్చి, అనంతరం గరుడ ముద్దలను ధ్వజ స్తంభం పైకి ఎగురవేశారు. గరుడ ప్రసాదం తీసుకునేందుకు భక్తులు పోటీపడ్డారు.

సాయంత్రం..

సాయంత్రం నిత్య ఆరాధనల అనంతరం 6.30గం టలకు భేరీ పూజ నిర్వహించారు. దేవతాహ్వానం, హవనం జరిపించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా భేరీ పూజ, సకల దేవతలను ఉత్సవాలకు ఆహ్వానిం చే దేవతాహ్వానం వేడుక గావించారు. భేరీ ధ్వనిచే ఆయ రాగ తాళములతో, స్తోత్ర పాఠములతో దేవ తలను ఆహ్వానించు ప్రక్రియే భేరీ పూజ అని పేర్కొ న్నారు. ఉత్సవం నిర్వహించే రోజు ల్లో మంత్ర పూర్వకంగా దేవతలను ఆహ్వానించి పంచసూక్త పఠ నములతో ఆశీస్సులు అందజేసి వారిని సంతృప్తి పరిచేందుకు హవనము జరిపిస్తామని తెలిపారు.



ఆలయంలో దేవతాహ్వానం పూజ నిర్వహిస్తున్న ఆచార్యులు



గరుడముద్దలను ఎగురవేస్తున్న ప్రధానార్చకులు

సాంస్కృతిక వేదికకు ఫైబర్ సెట్టింగ్స్



సాంస్కృతిక కార్యక్రమాల వేదిక కోసం తీసుకువచ్చిన ఫైబర్ విగ్రహాలు

యాదగిరిగుట్ట: యాదాద్రి శ్రీలక్ష్మీనర సింహస్వామి ఆలయ వార్షిక బ్రహ్మో త్సవాల్లో భాగంగా నిర్వహించే సాం స్కృతిక కార్యక్రమాలకు వేదికను అధికారులు సిద్ధం చేస్తున్నారు. ప్రధా నాలయానికి ఉత్తర దిశలో ఉన్న రథ శాల ముందు వైటీడీఏ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వ హించేలా వేదికను ఏర్పాటు చేయను న్నారు. ఇందుకు సంబంధించి హైద రాబాద్ నుంచి ఫైబర్ మెటీరియల్స్‌ను ఆర్కెటెక్చర్ ఆనంద్‌సాయి బుధవారం తీసుకువచ్చారు. వేదికకు ముందు ఫైబర్ మెటీ రియల్‌తో తయారు చేసిన దీప కన్యలు, ద్వార పాలకులు, యాలీ ఫిల్లర్లు, సింహాలను ఏర్పాటు చేయనున్నారు.

యాదాద్రిలో నేటి నుంచి అలంకార సేవలు

యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామికి ఏటా 11రోజుల పాటు బ్రహ్మోత్సవాల నిర్వహణతో యాదగిరిగుట్ట క్షేత్రం మహా పుణ్యక్షేత్రంగా విల సిల్లుతుంది. వైష్ణవ ఆలయాల్లో అలంకారోత్స వాలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తారు. పంచ రాత్ర ఆగమ పద్ధతిలో జరిగే యాదగిరీశుడి ఉత్సవాలు ఏ రోజుకు ఆ రోజు ప్రత్యేకత సంత రించుకుంటాయి.

అలంకార, వాహన సేవలు ఇవే..

శ్రీలక్ష్మీనరసింహస్వామి వారు అలంకార ప్రియుడు కావడంతో ఆచార్యులు వార్షిక బ్రహ్మో త్సవాల్లో మూడవ నుంచి అలంకార సేవలను ప్రారంభిస్తారు. 23వ తేదీన ఉదయం మత్స్యా వతార అలంకార సేవ, రాత్రి శేషవాహన సేవ, 24వ తేదీ ఉదయం వటపత్రశాయి అలం కార సేవ, రాత్రి హంసవాహన సేవ, 25వ తేదీ ఉదయం శ్రీకృష్ణాలంకారణం (మురళీకృ ష్ణుడు) సేవ, రాత్రి పొన్నవాహన సేవ, 26వ తేదీ ఉదయం గోవర్ధనగిరిధారి అలంకార సేవ, రాత్రి సింహ వాహన సేవ, 27వ తేదీ ఉదయం జగన్మోహిని అలంకార సేవ, రాత్రి అశ్వవాహన సేవలో స్వామివారి ఎదుర్కోలు ఉత్సవం, 28వ తేదీ ఉదయం శ్రీరామ అలంకార (హనుమంత వాహన సేవ), రాత్రి గజవాహన సేవలో తిరుక ల్యాణ మహోత్సవం, మార్చి 1వ తేదీ ఉదయం 11గంటలకు శ్రీమహావిష్ణు అలంకార గరుడ వాహన సేవతో అలంకార సేవలు ముగింపు. అదే రోజు రాత్రి దివ్య విమాన రథోత్సవం ఉం టుంది.

చివరి రెండు రోజులు ఇలా..

ఉత్సవాల్లో చివరి రెండు రోజులు సైతం విశేష పర్వాలను చేపడతారు. మార్చి 2వ తేదీన ఉదయం 10.30గంటలకు మహా పూర్ణాహుతి, చక్రతీర్థం, సాయంత్రం 6 గంటలకు శ్రీపుష్ప యాగం, దేవతోద్వాసన, దోపోత్సవాలను జరిపిస్తారు. 3వ తేదీన బ్రహ్మోత్సవాల్లో చివరి రోజు ఉదయం 10గంటలకు స్వామివారికి అష్టోత్తర శతఘటాభిషేకం, రాత్రి 9గంటలకు శృ ంగార డోలోత్సవాన్ని నిర్వహించి ఉత్సవాలకు పరిసమాప్తి పలుకుతారు.

స్వామివారికి నిత్యపూజలు

యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారికి నిత్య పూజలు సంప్రదాయంగా కొనసాగాయి. వేకువ జామునే ఆలయాన్ని తెరిచిన ఆచార్యులు స్వామిఅమ్మవార్లకు సుప్రభాతం, నిజాభిషేకం, సహస్ర నామార్చన వంటి పూజలు చేశారు. ఇక ముఖ మండపంలో ఉత్సవ మూర్తుల చెంత అష్టోత్తర పూజలను ఆచార్యులు గావించారు. వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు స్వామి అమ్మవార్ల బ్రహ్మోత్సవం సందర్భంగా పట్టు వస్త్రాలను సమర్పించారు. వనపర్తి జిల్లా కొత్త కోటకు చెందిన రాజేష్ క్రియేషన్స్‌కు సంబంధిం చిన నిర్వాహకులు మహంకాళి రాజేష్ - స్వేత దంపతులు మగ్గంపై నేసిన రూ.35వేల విలువ కలిగిన చేనేత పట్టు వస్త్రాలను ఆలయాధికారు లు, ఆచార్యులకు అందించారు.



పట్టు వస్త్రాలను సమర్పిస్తున్న భక్తులు

భక్తులకు ఉచిత వైద్యశిబిరం

స్వామివారి వార్షిక బ్రహ్మోత్స వాలకు, మొక్కులు తీర్చుకునేం దుకు వచ్చే భక్తులకు యాదగిరిప ల్లి పీహెచ్‌సీ వైద్యులు వంశీకృష్ణ, హరీష్‌ల ఆధ్వర్యంలో బుధవారం వైద్య శిబిరం నిర్వహించారు. కొం డపైన బస్టాండ్ వద్ద, కొండ కింద కల్యాణ కట్ట సమీపంలో వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు.

కల్యాణ వేదిక మార్పు

- బ్రహ్మోత్సవ మండపంలో తిరు కల్యాణోత్సవం



బ్రహ్మోత్సవ మండపం

యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ వార్షిక బ్రహ్మో త్సవాల్లో భాగంగా ఈ నెల 28వ తేదీన జరిగే స్వామివారి తిరు కల్యాణోత్సవం వేదికను అధికారులు మార్పులు చేశారు. మొదటగా ఉత్తర దిశలోని రథశాల ఉన్న మాఢ వీధిలో నిర్వహించాలని నిర్ణయించారు. కాగా.. అక్కడ వైటీడీఏ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వ హించనున్నారు. దీంతో అధికారులు ఉత్తర దిశలోని బ్రహ్మోత్సవ మండపంలో కల్యాణ వేడుకను నిర్వహించేం దుకు నిర్ణయం తీసుకున్నారు. సుమారు 3500 మంది కూర్చునే విధంగా గ్యాలరీ, మరో 8 వేల నుంచి 9వేల మం దికి పైగా భక్తులు కల్యాణాన్ని తిలకించేలా ఏర్పాట్లు చేస్తు న్నారు. ఉత్తర మాఢవీధి, క్యూకాంప్లెక్స్ పై భాగంలో ఉన్న ఖాళీ స్థలాల్లో భక్తులు కూర్చునే విధంగా ఏర్పాట్లు చేయను న్నట్లు అధికారులు తెలిపారు. తూర్పు రాజగోపురం ముం దు అలంకార సేవను అధిష్టించి పారాయణం పఠించే విధంగా వేంచేపు వేదికను సైతం ఏర్పాటు చేస్తున్నారు.



ప్రధానాలయంలో స్వామివారి దర్శనానికి క్యూలైన్లలో బారులుదీరిన భక్తులు

అంతర్జాతీయ సంస్థలు తెలంగాణ వైపు చూస్తున్నాయి

- శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి



మాట్లాడుతున్న గుత్తా సుఖేందర్‌రెడ్డి

కోదాడ: బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సం క్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై అంతర్జాతీయ సం స్థలు పెట్టుబడులు పెట్టేందుకు తెలంగాణ వైపు చూస్తున్నాయని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేం దర్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ దేశంలోనే అత్యంత అభివృద్ధి చెందుతున్న నగరంగా మారిందని పేర్కొ న్నారు. బుధవారం కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యా లయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం 2023-24 రాష్ట్ర బడ్జెట్‌లో సంక్షేమ, వ్యవసాయ రంగాలకు అధిక ప్రాధాన్యం ఇచ్చిందన్నారు. ప్రతిపక్షాలు అర్థం లేని విమర్శలు చేస్తున్నాయన్నారు. రైతులు అందరూ ప్రభుత్వానికి అండగా ఉన్నారన్నారు. బీఆర్‌ఎస్‌తో కేసీఆర్ దేశ దశ, దిశను మార్చడానికి ప్రయత్నిస్తున్నారని పేర్కొ న్నారు. సమావేశంలో ఎమ్మెల్యేలు బొల్లం మల్లయ్య యాదవ్, ఎమ్మెల్యే నలమోతు భాస్కర్‌రావు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు ఆయన కోదాడలో నూతనంగా నిర్మించిన లింగమంతుల దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు నివాసంలో ఆయ నను మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భం గా మాజీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ శశిధర్‌రెడ్డి తదిత రులు ఆయనను సన్మానించారు.

సింగిల్ పర్మిట్ విధానం అమలయ్యేలా చూడాలి

కోదాడఅర్బన్ : తెలుగు రాష్ట్రాల్లో సింగిల్ పర్మిట్ విధానం అమలయ్యేలా చూడాలని కోరుతూ లారీ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామినేని శ్రీనివాసరావు బుధవారం కోదాడలో మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజే శారు. గతంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీ నేటికీ అమలు కాకపోవడంతో లారీ యజమానులు తీవ్రంగా నష్టపోతున్నారని వాపో యారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలని విజ్ఞప్తి చేశారు. దీనికి మండలి చైర్మన్ సానుకూలం గా స్పందించి సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీయిచ్చారు.

పురుగుల మందు తాగిన మహిళ బ్రెయిన్ డెడ్

దేవరకొండ : పురుగుల మందు తాగి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మహిళ బ్రెయిన్ డెడ్ అయ్యిం ది. ఈ ఘటన దేవరకొండలో ఆలస్యంగా బుధ వారం వెలుగులోకి వచ్చింది. సీఐ శ్రీనివాసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని చింతబావి గ్రామానికి చెందిన నోముల యాదమ్మ కుమార్తెను అదే గ్రామానికి చెందిన కడారి కొండల్‌కు ఇచ్చి ఆరేళ్ల క్రితం వివాహం జరిపించారు. వీరిరువురికి కుమార్తె జన్మించింది. డెలివరీ అనంతరం లక్ష్మికి ఆరోగ్య సమస్యలు తలెత్తి కొంతకాలంగా కడుపునొప్పితో బాధపడుతోంది. దీంతో మనస్తాపానికి గురై ఈనెల 8న ఇంట్లో ఎవరూ లేనిసమయంలో పురుగుల మందు తాగిం ది. గమనించిన కుటుంబ సభ్యులు దేవరకొండ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో అక్కడినుంచి హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతున్న క్రమంలో బ్రెయిన్ డెడ్ అయినట్లు తెలిపారు. ఈ మేరకు లక్ష్మి తల్లి యాదమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సీఐ తెలిపారు.

విద్యుదాఘాతంతో ఒడిశా కార్మికుడు మృతి

బొమ్మలరామారం : విద్యుదాఘాతంతో ఒడిశా కార్మికుడు మృతిచెందాడు. ఈ ఘటన బొమ్మలరామారం మండల పరిధిలో బుధ వారం చోటు చేసుకుంది. పోలీసులు, తోటి కార్మికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బొమ్మలరామారం మండలంలోని లక్ష్మీతండా శివారు ప్రాంతంలోని ధీరావత్ భిక్షపతి ఇటుక బట్టీ సమీపంలోని నివాసంలో ఒడిశా రాష్ట్రా నికి చెందిన టను సబర్(33) ఉంటూ కూలి పనులు చేస్తున్నాడు. ఈ క్రమంలో మంగళ వారం రాత్రి తన నివాసంలో కరెంట్ బల్బ్ వెలుగక పోవడంతో ఓల్డర్‌ను పరిశీలిస్తుండ గా విద్యుదాఘాతానికి గురయ్యాడు.తోటి కార్మికులు గమనించి టను సబర్‌ను భువన గిరి ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతిచెం దినట్లు వైద్యులు ధృవీకరించారు. పోస్టుమా ర్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతుడి భార్య నమిత సబర్ ఫిర్యాదు మేరకు బుధవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ వెంకన్న తెలిపారు. సంఘటన స్థలాన్ని భువ నగిరి రూరల్ సీఐ వెంకటయ్య సందర్శించి ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు.

అభివృద్ధి పనులకు సహకరించాలి



ఎమ్మెల్యేతో మాట్లాడుతున్న కౌన్సిలర్ దశరథ

భువనగిరి: పట్టణంలోని వివిధ వార్డుల్లో చేపడు తున్న అభివృద్ధి పనులకు మున్సిపల్ విపక్ష కౌన్సిలర్లు సహకరించాలని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. భువనగిరి పట్టణంలోని 21, 22, 23, 24, 25 వార్డుల్లో ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా 25వ వార్డులో బీజేపీ ఫ్లోలీడర్ మాయ దశరథతో పాటు బీజేపీ కౌన్సిలర్లు వచ్చి మాకు సమాచారం లేకుండా ఎలా పర్యటిస్తారని నిల దీశారు. అలాగే 21వ వార్డులో పర్యటిస్తుండగా కాం గ్రెస్ కౌన్సిలర్లు పర్యటనన్ను అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే, అధికార పక్షం, విపక్ష కౌన్సిలర్లు పరస్పర ఆరోపణలు చేసుకు న్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి మాట్లా డుతూ ఎమ్మెల్యేగా ప్రజల ప్రతినిధులుగా వార్డుల్లో పర్యటించే అధికారం తమకు ఉంటుందని చెప్పారు. వార్డుల అభివృద్ధి చేయడమే లక్ష్యంగా సమస్యలను తెలుసుకునేందుకు పర్యటిస్తున్నా న్నారు. పట్టణంలోని వార్డుల అభివృద్ధికి నిధులు ఖర్చు చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ ఆంజనే యులు, కమిషనర్ నాగిరెడ్డి ఎమ్మెల్యే చేసే వార్డు పరిధిలోని కౌన్సిలర్లకు సమాచారం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కిష్టయ్య, బీఆర్‌ఎస్ పట్టణకమిటి అధ్యక్షుడు ఏవీ కిరణ్‌కు మార్, ప్రతి పక్ష కౌన్సిలర్లు పోత్నక్ ప్రమోద్‌కుమా ర్, రత్నపురం బలరాం, విజయ్‌కుమార్, సుమ, రాకేష్, పడిగెల రేణుక, వెంకటేష్ బీసుకుంట్ల సత్య నారాయణ, నాయకులు పాల్గొన్నారు.

ఉప సర్పంచ్ చెక్‌పవర్ తొలగించాలని తీర్మానం

మఠంపల్లి : మండలంలోని బక్కమంతులగూడెం గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ చెక్ పవర్‌ను రద్దు చేయాలని కోరుతూ పాలకవర్గం బుధవారం ఏక గ్రీవ తీర్మానం చేసింది. ఈ సందర్భంగా సర్పంచ్ బేత విజయకుమారి వెంక ట్‌రెడ్డి, కార్యదర్శి మద్దులు వెంకటేశ్వర్లు స్థానిక విలేకరులతో మాట్లాడారు. కొంత కాలంగా గ్రామ ఉప సర్పంచ్ నాగలక్ష్మీసైదులు గౌడ్ పాలవర్గం ఆమో దించి చేపట్టిన పనులను ఎంబీల ప్రకారం పూర్తి చేసినప్పటికీ చెక్కులపై సం తకాలు చేయడం లేదని తెలిపారు. పరిపాలనలకు సహకరించడం లేదని అధికారులకు కూడా ఫిర్యాదు చేశామని తెలిపారు. దీంతో 8మంది వార్డు సభ్యులు ,సర్పంచ్, గ్రామస్తులతో కలిసి ఉపసర్పంచ్ చెక్‌పవర్ తొలగిం చాలని తీర్మానం చేసి ఉన్నతాధికారులకు పంఇంచనున్నట్లు తెలిపారు. అయితే ఉప సర్పంచ్‌కు అనుకూలంగా ఒక్క వార్డు సభ్యుడు కూడా లేక పోవడం గమనార్హం.

కారు అదుపుతప్పి మహిళ మృతి

- నిజామాబాద్ జిల్లాలో ఘటన
- మృతురాలు అనంతగిరి మండల వాసి



డిచ్‌పల్లి మండలం ధర్మారం (బి) వద్ద డ్రైనేజీలోకి దూసుకెళ్లిన కారు



గుండ జయలక్ష్మి మృతదేహం

డిచ్‌పల్లి (నిజామాబాద్ రూర ల్): నిజామాబాద్ జిల్లా డిచ్ పల్లి మండలం ధర్మారం(బి) గ్రామంలోని చర్చి సమీపంలో బుధవారం తెల్లవారు జామున కారు అదుపుతప్పి డ్రెయినేజీలోకి దూసుకెళ్లిన ఘటనలో ఓ మహిళ అక్కడిక క్కడే మృతిచెందగా మరో ఇద్దరు గాయపడ్డారు. డిచ్‌పల్లి ఎస్సై కెగణేష్ తెలిపిన వివ రాలు ఇలా ఉన్నాయి. అనంత గిరి మండలం త్రిపురవరం గ్రామానికి చెందిన పుచుకుల గోపాలకృష్ణ, మేనత్త గుండ జయలక్ష్మి(38), బాబాయి ఆనం దం సాంబశివరావుతో కలిసి మంగళవారం రాత్రి 10 గంటలకు సూర్యాపేట నుంచి నిజామాబాద్‌కు బయలుదేరారు. వీరు ప్రయాణిస్తున్న కారును సాం బశివరావు నడుపుతున్నాడు. బుధవారం తెల్లవారుజామున సుమారు 5గంటలకు డిచ్‌పల్లి మం డలం ధర్మారం(బి) గ్రామం వద్ద సాంబశివరావు నిద్రమత్తులో ఉండ టం వల్ల కారు అదుపుతప్పి రోడ్డుప క్కన గల డ్రెయినేజీలోకి దూసుకె ళ్లింది. కారు ముందు ఉన్న బెలూన్లు తెరుచుకోవడంతో ముందు ఉన్న సాంబశివరావు, గోపాలకృష్ణ స్వల్ప గాయాలతో బయట పడ్డారు. కారు వెనక సీటులో పడుకున్న జయలక్ష్మి ప్రమాదం జరిగిన వెంటనే షాక్ గురికావడంతో మృతిచెందింది. మార్కెటింగ్ ఉద్యోగం చేసే గోపాలకృష్ణ, కొద్ది కాలం క్రితం నిర్మల్ జిల్లా లోహెస్రా మండ లం గడ్‌చాందాకు చెందిన యువతిని ప్రేమించి పెళ్లి చేసుకు న్నాడు. మూడు నెలల క్రితం ఆమె బిడ్డకు జన్మనిచ్చింది. తన భార్యాబిడ్డలను ఇంటికి తీసుకెళ్లేందుకు మేనత్త, బాబాయిలతో కలిసి గోపాలకృష్ణ నిజామాబాద్‌కు వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. గోపాలకృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసు కుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గణేష్ తెలిపారు.

యూరియా బారులు



ఏపూరులో క్యూలైన్‌లో నిల్చున్న రైతులు

ఆత్మకూర్-ఎస్(సూర్యాపేట): సూర్యాపేట జిల్లా ఆత్మకూర్(ఎస్) మండలంలోని రైతులకు యూరియా కష్టాలు తప్పడంలేదు. వారం రోజుల నుంచి యూరియా కోసం ప్రదక్షిణలు చేస్తున్నారు. మండల వ్యాప్తంగా నాట్లు పెట్టిన పొలాలు పొట్ట దశకు వస్తుండడంతో యూరియా కోసం తిరుగుతున్నారు. కలెక్టర్ చొరవ తీసుకొని మండలానికి 80 మెట్రిక్ టన్నుల యూరియా పంపినా సరిపోకపోవడం తో గంటల కొద్దీ క్యూ లైన్లలో నిల్చొని వెనుదిరిగి పోతున్నారు. బుధవారం ఏపూరు, ఆత్మకూర్, నెమ్మికల్లు పీఏసీఎస్ కేంద్రాల్లో యూరియా అమ్మకాలు జరపగా కర్షకులు గంటల కొద్దీ ఎం డలో నిల్చొని వెనుదిరిగిపోయారు. అధికారులు స్పందించి డిమాండ్‌కు తగ్గట్టు యూరియా సర ఫరా చేయాలని వారు కోరుతున్నారు.